

# విడిపోయిన ఆనందం

శనివారపు రామసుబ్బారావు

అరుణ ఆనందం వైపు చూస్తూ నవ్వింది. ఆనందం మనసులో చిలిపి ఊహలు మొలకెత్తాయి. ఆమె ఈ వైపు చూస్తే తప్పనిసరిగా గమనించేలా, ఆమె వైపే ఓరగా చూస్తూ నిల్చున్నాడు.

ఆనందం గది కిటికీ తెరుచుకోగానే ఎదురింట్లో కిటికీ దగ్గర నుంచున్న అరుణ మళ్ళీ నవ్వింది—మళ్ళీ నవ్వినా ప్రేమ కాదు, వ్యంగ్యంగా నవ్వు అన్నట్లు, మెరుస్తున్న తన ప్రతిబింబాన్ని చూసుకుంటూ. ఆనందానికి ఒళ్ళు మండింది. ఆమె కేం పనిలేదా?.. ఎప్పుడూ నా ఇంట్లో అలా ముఖం చూసుకుంటూ యెందుకు మురిసిపోతుంది?.. తన కంటే అందగత్తె ఎక్కడా లేదా? ఆమెకెంత అహంకారం కూడదు—అనుకున్నాడు. విసురుగా కిటికీ తలుపులు మూసేశాడు.

ఆ గదిలో వెలుతురు తక్కువ. ఒక్కటే కిటికీ. అది కాస్తా మూసుకున్నాక చీకటి అలుముకుంది. వైపు చూసేడు. కిటికీ మూసింది. కాని ఆనందంలో కోపం పోలేదు—

ఉదయాన్నే, కళ్ళల్లో్లు నులుముకుంటూ, కిటికీ దగ్గర నిల్చుని, కిటికీ గుమ్మం మీద లోపలిగా అద్దాన్ని చూసుకోవడం ఆనందానికి అలవాటు. ఆ నిర్లక్ష్యంగా సాగే అలవాటు ఒకనాడు చిన్న గాయం అయింది. ఆనందం తలెత్తి చూస్తే యెదు రింట్లో, కిటికీ దగ్గర నిలబడి అరుణ కనిపించింది. ఆమె యెందుకో ప్రవర్తిస్తోందో అతడి కర్థం కాలేదు. ఆ నాటినుంచి అరుణ యేదో ఒకరకంగా ఆనందాన్ని కవ్వించడం రివాజైపోయింది. ఆనం దం పట్టించుకునేవాడు కాదు. ఆమె కూడా చదువు కోసం గదా! ఎంతకాలం తన గురించి ఆ భావ్యం వ్యర్థం చేసుకుంటుందని సరిపెట్టుకునేవాడు. తలెత్తకుండా తన మానాన చదువుకునేవాడు.

ఆ రోజు మాత్రం ఆనందంలో సహనం చచ్చిపోయి

క్రిందికి తల వంచుకొని వెళ్ళిపోయింది. ఆ క్షణంలో పట్టుదల, ప్రతీకారం చోటు చేసుకున్నాయి. అరుణకు తగిన బుద్ధి చెప్పాలనే వాంఛ అతనిలో గాఢంగా నాటుకుంది.

తన కోరిక తీరే వరకూ కిటికీ తలుపులు తెరవ కూడదనుకున్నాడు.

* * *

అరుణ వెయిటింగ్ రూంలోకి రాగానే మిత్ర బృందం ఆమెను చుట్టేసింది.

"ఆనందుడే అవస్థలో ఉన్నాడే?" భవాని ప్రశ్నించింది అరుణ భుజం మీద వాలుతూ.

'మా బామ్మర్ది సర్దుకుపోవుంటాడులే! అరుణ తక్కువదా!' యెంతో గర్వంగా అంది భవాని.

'ఒకవేళ వాళ్ళింట్లో వుంటే తోక తొక్కిన తాచులా బుసలు కొడుతూ ఉంటాడు' అంది నాగమణి.

'అసలెంతవరకూ వచ్చిందో చెప్పవే!'—నవ్వాపు కోలేని సరోజ అరుణను తొందర పెట్టింది.

'అబ్బబ్బ!... కాస్త గోలగాని నవ్వులేని చెప్ప నిస్తారా?' అరుణ విసుక్కుంది.

ఒక్కసారిగా సద్దుమణిగింది.

అన్ని రోజుల వరకూ అరుణ యెంత గొడవ చేసినా ఆనందం పట్టించుకోలేదన్న వార్త క్రితం రాత్రే అనుమానం అనుకుంటున్న ఆ బృందమంతా అరుణ యేం చెప్తుందో నన్న ఆతృతలో వున్నారు.

'గెలుపు మనదే!' అంది అరుణ మెరుస్తున్న కళ్ళతో.

కళ్ళార్పి, కుతూహలం పొంగిపొర్లగా తల వూపారు.

'నే చెప్పలే..అరుణ సాధించి తీరుతుందని'—నీల చప్పట్లు చరుస్తుంది.

'అసలేం జరిగిందో చెప్పవే' నవ్వాపుకుని సరోజ అరుణను కుదిపేసింది.

అరుణ అంతా వివరంగా చెప్పింది.

'..వాళ్ళు అందర్నీ చూడకుండా తలుపు మూసుకొని చేసిన మనోరథాలు నెరవేరాయి అంతే' అంది భావన్నా— తన నవ్వుల్ని దాచుకుని, అన్నీ నవ్వులు చెర్చు కుంటూ.

'అవునవును. అంతే!'—అందరూ ఒకటిగా అంటూ నవ్వు వాళ్ళంతా వంత పాడారు.

ఇంతలో గంట మ్రోగింది.

* * *

చివరికి, అందరూ ఆమె వైపు చూస్తూ— నవ్వుకున్నారు.

ఆనందం చాలా ముభావంగా ఉంటున్నాడు.

ఆ వేళలో ముసుగు తన్ని ఆలోచిస్తూ పడుకున్నాడు. కాని అతని తలలో మాత్రం, అరుణ మీద యేవిధంగా పగ సాధించాలన్న ఆలోచనలే తిరుగుతున్నాయి.

నిద్ర లేవగానే అతని చేతితో వ్రాసుకునే క్రితం రంగులో అరుణ ఒకటే ప్రత్యక్షమవుతోంది. చదువుదామని పుస్తకం తీస్తే అందులో అక్షరాలకు బదులు ఆమె పేరే కన్పిస్తోంది.

ఆనందంలో అశాంతి వరద సముద్రంలో నది పోటెత్తినట్టు, పెరగ నారంభించింది.

* * *

ఒకరోజు రాత్రి ఆనందం మంచం మీద పడుకుని వారాలు లెక్క పెడుతున్నాడు.

విజిలో తలుపు తట్టిన చప్పుడైంది.

'ఎవరది?' అంటూనే తలుపు తీసాడు.

ఆశ్చర్యంతో రెండడుగులు వెనక్కి కూడా వేసాడు.

'మీరా!' అంటూ.

గుమ్మం అవతలగా నుంచున్న అరుణ తలవంచుకుంది.

ఎవరి మీద పగ తీర్చుకోవాలనుకున్నాడో ఆమె ఒంటరిగా, అతని ముందు, నిందితురాలిగా నిలబడి వుంది. ఆనందానికి ఇంతకంటే యేం కావాలి?

'నా ప్రవర్తనకు విచారిస్తున్నాను' అంది అరుణ చివరికి—బాధనంతా మాటల్లో నింపుతూ.

'ఔన్లెండి!.. మర్యాదగా ప్రవర్తించడం అందరికీ చేతకాదు' అన్నాడు వ్యంగ్యంగా.

అరుణ అతని మాటలకు నొచ్చుకోలేదు.

'నేనంటే మీకు కోపం వుండడం సహజమే... అది మీ తప్పుకాదు..నాది. అందుకనే క్షమాపణలు కోరుదామని స్వయంగా వచ్చాను.' అంది సౌమ్యంగా.

'తప్పుచేసిన వాళ్ళు శిక్ష అనుభవించాలి.' క్షమాపణలతో చేసిన తప్పు కడిగేసుకోవాలనుకోవడం అవివేకం,—ఆనందం కొద్దిగా ఆవేశంగానే అన్నాడు.

'ఔనండి!.. మీరు నామీద పగ తీర్చుకోదలచుకుంటే నేనందుకు సిద్ధమే. కాని ఆ కిటికీ మూసేసి యెందుకు గదిలో వెలుగు లేకుండా చేసుకుంటున్నారు? అది మిమ్మల్ని మీరు వంచించుకోవడం కాదూ?' అరుణ సూటిగా ప్రశ్నించింది.

ఆనందం తెల్లబోయాడు. ఆమె చెప్పింది నిజమే. తన మనసు పాడు చేసుకుని చదువు చెడగొట్టుకుంటున్నాడు కాని, ఆమె నేం చెయ్యగలిగాడు?

అయినా తనలో లోపాన్ని ఆమె యెత్తి చూపడం సహించలేకపోయాడు.

'కొన్ని యిబ్బందులున్నా కిటికీ మూసే వుంచడమే నయం. గాయపడ్డ వాళ్ళ బాధే నా తప్పుతుంది'—అని నవ్వుకున్నాడు.

'మనుష్యుల ప్రవర్తనలు యెల్లకాలం ఒకేలా ఉండవు. ఏదైనా తప్పు చేస్తే ఆ సంఘటనే కళ్ళ ముందు మెదిలి ఆ తప్పును పదే పదే గుర్తుచేస్తూ మనసును బాధిస్తుంది. పొరపాటు గ్రహించి దిద్దుకునేదాకా బాధ తప్పదు. నా కటువంటి బాధ నుంచి విముక్తి కావాలి.' అని అరుణ అంటుంటే ఆనందం చలించాడు. అతని గుండెల్లో జాలి వేసింది.

కాని పట్టుదల అడ్డు తగిలి అతనికి కర్తవ్యాన్ని గుర్తు చేసింది.

'చూడండి!.. మీరు బాధపడడం అనవసరం. నేనింకొంత కాలంలో యీ పరీక్ష పాసై వెళ్ళిపోతాను. కాని నా మనసులో యీ సంఘటనలు మిగిలిపోతాయి. వాటికి సంబంధించిన మనుష్యుల మనస్తత్వాలు కూడా వెంటనంటే వుంటాయి.'—అని కూడా అనిపించింది.

మంచితనం అప్రయోజనం అనుకుంది అరుణ.

విసురుగా అతని గదిలోకి అడుగుపెట్టి, కిటికీ దగ్గరకు వెళ్ళి, తలుపులు తెరిచింది.

'మిస్టర్!. మీరు మనిషికారు. మీ హృదయానికి స్పందన లేదు. తప్పు చేసిన వారిని దండించడంలో కంటే క్షమించడంలోనే ఔదార్యం వుంది. అది మీరు గ్రహించలేకపోవడం నా దురదృష్టం.' అంటూ యెంత వేగంగా వచ్చిందో అంత వేగం గానూ వెళ్ళిపోయింది.

ఆనందం నిశ్చేష్టుడయ్యాడు.

* * *

ఆ రాత్రి ఆనందానికి నిద్ర రాలేదు. తను తొందరపడ్డాడేమో ననుకున్నాడు. అరుణ మనసు నొప్పించినందుకు తనను తను నిందించుకున్నాడు.

ఆడదంటే అహంకారానికి ప్రతిరూపమనే భావన తనలో వేళ్ళు నాటుకుపోవడంవల్లనే ఆమెను క్షమించలేకపోయాడు. దానికి పద్మే కారణం.

పద్మ, ఆనందానికి మామయ్య కూతురు.

గులాబికి ముళ్ళున్నట్లుగానే ఆమె అందం వెనుక అహంకారం కూడా వుంది. ఆ పల్లెటూళ్ళో గొప్పగా చూసే ఎ. యస్. సి. చదువు, తండ్రికుండే డబ్బు, ఆయన చూపే గారాబం, ఆమెను అందలం యెక్కించాయి.

అప్పట్లో ఆనందం పొలం పనిచేస్తూండేవాడు. ఏదైనా అవసరార్థం మామయ్య యింటికి వెడితే పద్మ యెదురైనా పలకరించేదికాదు. పైగా వాళ్ళ పాలేర్లో ఒకడిగానే చూసేది. ఇది కనిపెట్టి పద్మ తల్లి కూతుర్ని మందలించేది. ఆనందాన్ని వాళ్ళకు పెళ్ళి యేమీ అనుకోవద్దని కూడా బ్రతిమాలేది. ఆమెదంతా వాదస్తపు బాపతు. ఏనాటికైనా ఆనందం అల్లుడవనున్నవాడే కదా అన్న అమాయకపు ఉత్సాహంతో యెన్నో మర్యాదలు చేసేది. ఆనందానికి నవ్వొచ్చేది. అతడికి మామయ్య గురించి పూర్తిగా తెలుసు. ఆయన మనసులో అల్లుడి ఆలోచనే లేదు. పెద్ద చదువు, యింకా పెద్ద హోదా, తరగని ఆస్తి, అందం, హుందా, యింకా యేవేవో భావాలు ఆయన వూహల్లో తిరుగుతాయి.

ఆనందం తల్లికి ఒక్కటే బెంగ—పద్మ తన కోడలు కాకుండాపోతుందేమోనని. ఆమే తనకోడలైతే బోలెడు ఆస్తితో వస్తుంది. తన కొడుకు తెలివితో డబ్బు గడిస్తుంటాడు. తను నిశ్చింతగా కళ్ళు మూసుకోవచ్చు—అనుకొంటుంది. అప్పటికీ ఉండబట్టలేక అన్నయ్య లేని సమయం చూసి, అతడింటికి వెళ్ళి వదినతో మాట్లాడింది. 'మేనరికం కలుపుకుందామా!.. నువ్వేంతగ చెప్పాలా!' అని కూడా అనిపించుకుంది.

ఆనందానికి తల్లి ప్రవర్తన నచ్చలేదు. తనకి పదవిమీదా ఆస్తి వుంది. డబ్బు మీద తనకి వ్యామోహం కూడా లేదు. మామయ్య సంగతి తెలుసుంటే, అమ్మ యెందుకిలా ఆశ పడుతుంది?—అనుకున్నాడు.

ఒక పండగనాడు ఆనందం, తల్లి బలవంతం మీద ఆమెతో మామయ్య యింటికి వెళ్ళాడు.

భోజనాలయ్యాయి.

అత్తయ్య పద్మతో 'బావకు తాంబూలమియ్యవే!' అంది.

'ఉహు!.. నేనివ్వలేను' అంది పద్మ ముఖం ముడుచుకుని.

'అదేం సిగ్గే తల్లీ. అయినా యింకెంత కాలంలే! మూడు ముళ్ళు పడ్డాకనైనా యివ్వక తప్పుతుందా!' అంది బాగా చదువున్న దగ్గర బంధువొకావిడ.

'నాన్నా నేను చెప్పానేది!.. చదువులేని మొద్దు' పద్మ పెడసరంగా సమాధానం చెప్పింది.

అంతమందిలోనూ అకారణం అవమానం జరిగిపోయింది.

'తప్పమ్మా!...బావ నంతమాట అనకూడదు'—ఆనందం అత్తయ్య మందలించింది.

'ఏం?...గేదెలు కాసుకుని పొలం దున్నుకునే వాడేగా!... ఏమన్నా తప్పులేదు.' పద్మ తనను సమర్థించుకుంది.

ఆనందం తల్లి, తన కొడుకును పద్మ పదిమందిలోనూ తూలనాడడం, సహించలేకపోయింది.

'ఆదేమ్మాటే!.. వాడికి ఆస్తి తక్కువా అందం తక్కువా?—ఒక్క చదువు లేకపోయిందిగాని. ఆమాటకొస్తే ఏ ఆంధ్ర మాత్రం గేదెలు కాయలేదూ? పొలం దున్నలేదూ? అంటూనంటూ వున్న ఆచారాన్ని చిన్నబుచ్చడం ధర్మం కాదు.' అనేసింది.

'వాడికే బుద్ధి వుంటే వదినా!.. చిన్నపిల్ల ఏమనుకోకు.' అని ఆనందం అత్తయ్య, ఆమెను బ్రతిమాలడంతో ఊరుకుంది.

అదంతా గమనిస్తున్న ఆనందం తొందరగా ముందుకొచ్చాడు ఆవేశంతో.

అందరి చూపులూ అతడి మీదే వున్నాయి.

'అమ్మా!.. ఇంటికి పోదాం పద.' అన్నాడు గంభీరస్వరంతో ఆనందం తల్లి లేచిపోయింది.

కొడుకేం అఘాయిత్యం చేస్తాడోనన్న భయం ఆమెను పట్టుకుంది. అందుకనే మారుమాటాడకుండా ఆనందం వెంట వచ్చింది. అంతవరకూ మౌనం జరుగుతున్నట్లు వూరుకున్న ఆనందం మామయ్య వాకిట్లోకి వచ్చాడు.

'మా మర్యాదలేం తక్కువైందని వెళ్ళిపోతున్నారు?' అని ప్రశ్నించాడు.

'మర్యాదే గొప్పగా వుంటే యింకా యిక్కడ వుంటానా?' ఆనందం యెదురు ప్రశ్న వేశాడు.

'నాకు యిదంతా నువ్వు చెప్పుతావా?'

'చెప్పినా ప్రయోజనం లేదు.'

'పొగరుబోతా!' ఆనందం మీద కోపం, పద్మ మాటల కొరడా రాపిడి.

'మామయ్యా!...మీకు డబ్బుందని మిడిసిపడకు. అవకాశం వస్తే నేనూ సంపాదించగలను. మీ కూతురు చదువుకున్నదని, అందుకే అది పొంగిపోవడం అందరికీ శాశ్వతం కాదు. నా చదువును చూసి మీరు తలవంచే రోజు వస్తుంది. మమ్మల్ని తూలనాడిన మీరు యేం బాగుపడతారో కూడా చూస్తాను.' అంటూ ఆనందం తల్లిని తీసుకుని అక్కడనుండి వెళ్ళిపోయాడు.

ఆనాటి ఆ సంఘటనే అతడి జీవితానికి గీటురాయి.

చదువు లేనందుకు సంఘంలో గౌరవం లేదని గ్రహించి అతడు పట్టుదలతో మెట్రిక్ ఫస్టుక్లాసులో పాసయ్యాడు. కాలేజీలో అతడి ప్రతిభ చూసి ప్రతిభా సహాయం అందించారు. అతడు పై క్లాసుకొచ్చాడు. అతడి పట్టుదలతో యమ్. ఏ. కూడా పూర్తవుతుంది.

పద్మ బి. ఏ. లో పరీక్షలు కొట్టి యెదారి ప్రేమతో పెళ్ళి చేసుకుంది. భర్త యొక్కడో డాక్టరుగా పని చేస్తున్నాడు. అన్ని సౌకర్యాలు వున్నాయట. అల్లుడి విషయం తెల్సుకుని పద్మ తల్లిదండ్రులు క్రుంగిపోయారు. ఆనందం వారి స్థితికి జాలిపడలేదు. పెళ్ళైనప్పటినుంచి వాళ్ళ గురించి ఆలోచించడమే మానుకున్నాడు.

# ఓడిపోయిన ఆనందం

అక్కడా అరుణ అతనిలో చైతన్యాన్ని కలిగించటంతో గతంలోకి వెళ్ళక తప్పలేదు.

పద్మకీ అరుణకీ చాలా తేడా వుంది. పద్మ అహంకారం అరుణలో చూడడం పొరపాటే. అరుణలో చిలిపితనం, దాని వెనక పశ్చాత్తాపం వున్నాయి. మనుష్యుల్ని కరిగించే శక్తి వుంది.

నిష్కల్మషంగా క్షమాపణలు కోరితే కర్కశంగా ప్రవర్తించాడు. తనకంటే పాషాణం నయం. ఆమె యెదుట తన తప్పు ఒప్పుకోవాలి—అనుకున్నాడు, ఆనందం.

ఎప్పుడు తెల్లవారుతుందా అన్న ఆరాటంతోనే అతడికి మగత నిద్ర పట్టింది.

* * *

తెల్లవారింది.

కిటికీ తలుపులు తెరిచిన ఆనందం తెల్లబోయాడు. ఎదురింటి కిటికీ మూసివుంది.

ఆనందం మనసు బాధతో మూల్గింది.

ఎలాగో అవశ్యాలు పూర్తిచేసి కాలేజీకి వెళ్ళాడు.

కళ్ళు ఆమె కోసమే వెతికాయి.

సమయం చూసి ఆమె ఒంటరిగ పోతున్నప్పుడు—

'అరుణగారూ!..' అని పిలిచాడు.

ఆమె వెనక్కు తిరిగింది. ఆనందాన్ని చూసి కనుబొమలు ముడిచింది.

'నిన్నటి నా ప్రవర్తనకు సిగ్గు పడుతున్నాను'—దైన్యంగా అన్నాడు.

ఆమె యేం మాట్లాడలేదు.

ఆనందం కుంచించుకు పోయాడు.

అయినా మాటల్ని దాచుకోవడం యిష్టంలేక—

'నన్ను క్షమించుతారా!' అన్నాడు.

అరుణ కరిగిపోయింది.

'జరిగింది మర్చిపోండి ఆనందం గారూ.. తప్పు చెయ్యడం మానవ సహజం. అంతమాత్రానికే క్షమాపణలా!' అంది.

అరుణ మాటలు పన్నీటి జల్లులా అనిపించాయి ఆనందానికి.

'మీరు మానవుల్లో వుండవలసిన వారుకారు.' ఆనందం కృతజ్ఞతా పూర్వకంగా అన్నాడు.

'నేనంటే మీకెందుకింత కోపం!'—అరుణ నవ్వుతూ వెళ్లిపోయింది.

ఆనందంలో ఎవరెస్టు శిఖరం యెక్కినంత ఉత్సాహం పొంగి పొర్లింది.

* *

కాలగమనం చిత్రమైనది. ఎత్తుపల్లాల లాంటి కష్టసుఖాల మార్గంమీద మానవులను నడిపించడం దానికే చేతనవును.

అంతవరకూ కష్టాలలోనే మునిగితేలిన ఆనందానికి అరుణ సాహచర్యం యెంతో హాయిగా అనిపిస్తుంది. ఆమె పేరు తలచుకుంటేనే అతని ఒడలు పులకరిస్తుంది. ఆమెను చూడని క్షణం ఒక యుగంలా తోస్తుంది.

అరుణంటే ఆమడ దూరంలో వుండే ఆనందం, అరుణ నామస్మరణలో పడ్డాడంటే ఆశ్చర్యంగానే వుండొచ్చు. కాని యిది నిజం. ఇకముందేం జరిగినా కూడా ఆశ్చర్యపడనక్కర లేనంతటి పచ్చి నిజం.

* * *

'రేపు నా పుట్టినరోజు. మీరు తప్పక రావాలి. భోజనం కూడా మా యింట్లోనే.'—అరుణ ఆనందాన్ని ఆహ్వానించింది.

ఈ విషయంలో అరుణకి తండ్రి ప్రోద్బలం కూడా వుంది. ఆయన ఆనందాన్ని చాలాసార్లు పలకరించారు. అతని సుగుణ సంపత్తిని, తెలివితేటలను లోలోనె మెచ్చుకున్నారు. తమ యింట్లో స్వేచ్ఛగా మసిలే అవకాశాన్ని కూడా కల్పించారు.

ఆయన ఆడపిల్ల తండ్రి. అనుభవజ్ఞుడు. అవకాశాలను జారవిడుచుకోవడం యిష్టం లేనివాడు. ఆనందం మీద పెంచుకున్న ఆశలను నిజస్థితికి తీసుకురావాలనే ఆరాటం వున్నవాడు.

ఆనందం ఆయన అభిప్రాయాన్ని గ్రహించాడు. తన సమస్య కొంత తీరిందని సంతోషించాడు. అరుణతో సూటిగా మాట్లాడే సమయం కోసమే యెదురు చూస్తున్నాడు.

అరుణ పిలుపు ఆనందానికి యెడారిలో ఒయాసిస్సులా అనిపించింది.

'మీరేతే పరి[illegible] రాకుండా వుండగలవా!'—అని ఆమె కళ్లలోకి చూస్తూ అన్నాడు.

అరుణ సిగ్గుతో మొగ్గలా ఐపోయింది.

మౌనంగా మాయమైంది.

సాయంత్రం అయ్యింది.

ఆనందం ముస్తాబింకా పూర్తి కాలేదు.

అప్పటికి రెండు జతల బట్టలు మార్చాడు. నాలుగుసార్లు తల దువ్వాడు. ముఖాన్ని అద్దానికో అంకితం చేసాడు.

చివరికెలాగో సంతృప్తిపడి, అరుణ కోసం కొన్న బహుమతిని తీసుకుని, రూంకి తాళం వేసి బయట పడ్డాడు.

గుమ్మంలోనే పోస్టుమెన్ యెదురయ్యాడు.

టెలిగ్రాం అందించి వెళ్ళిపోయాడు.

ఆనందం చేతులు వణికాయి.

ఆతృతగా వార్త చదివాడు.

అతనికి ముచ్చెమటలు పోసాయి.

తక్షణం అరుణ యింటికి పరుగెట్టాడు.

'మా అమ్మకు సీరియస్‌గా వుందట. నేను వెంటనే వెళ్ళాలి'—అని మాత్రం అనగలిగాడు. చేతిలో తను తెచ్చిన ప్యాకెట్ వుంచాడు.

అరుణకి అతడి పరిస్థితి చూస్తే జాలేసింది.

'పాపం!' అనుకుంది వెళ్ళిపోతున్న ఆనందాన్ని చూస్తూ. అతడు ఆనందంగా తిరిగిరావాలని కూడా అనుకుంది.

ఆగమేఘాల మీద తన యింట్లో ప్రవేశించిన ఆనందం తల్లి మంచం దగ్గరకు పరుగెట్టాడు.

కన్నకొడుకును చూసుకోగలిగానన్న సంతృప్తికి ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

'వచ్చావా బాబూ!' అంది సంతోషంగా.

'నన్నొదిలి పోకమ్మా!' అంటూ ఆనందం బావురుమన్నాడు.

తను తల్లిని వదిలి వుండలేదు. తనను అన్నింటా ప్రోత్సహిస్తూ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసింది. ఆమె లేని తన బ్రతుకు వృధా! ఆనందం తల్లి కళ్ళల్లోకి చూసాడు. ఆమె సజల నయనాల్లో అతని రూపమే కదులుతోంది.

'ఆమె తన [illegible] 'పద్మా!' అంటూ పిలిచింది.

తిరిగి చూసిన ఆనందం పద్మను చూసి దిగ్భ్రాంతుడయ్యాడు. పద్మ నవ్వుని నుదుటు తోసినా అతడిని వెక్కిరించింది.

'చూసావా ఆనందం!... దాని బ్రతుకెలా గయ్యిందో!..చిన్నారి వయసులోనే భగవంతుడు చిన్నచూపు చూసాడు. నేను కళ్ళు మూసేలోగా దాని నుదుట బొట్టు పెట్టవా!'— ఆనందం తల్లి దీనంగా అర్థించింది.

ఆనందం అయోమయంగా తల్లివైపు చూసాడు. ఆమె చూపుల్లో ఆతృత నిండివుంది.

ఆనందం ముఖం పాలిపోనారంభించింది. తన భవిష్యత్తు గిర్రున తిరుగుతున్నట్లనిపించింది. అంతరాత్మ క్షణక్షణం—'ఆ పని నేను చెయ్యలేను'— అనమని ఆదేశిస్తోంది.

పద్మ వైపు చూసాడు. ఆమె ముఖంలో, యే భావమూ లేదు.

తల్లి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

'నీ మాట కాదనలేనమ్మా!' అన్నాడు.

ఆనందం తల్లి ముఖంలో ఉత్సాహం వెల్లివిరిసింది.

ఆమె కోరిక మేరకు పద్మ నుదుట కుంకుమ వెలసింది.

పట్టలేని సంతోషం ఆనందం తల్లి గుండెల్ని కూడా చీల్చింది.

* *

నిశిరాత్రి వేళ, పెరట్లో, తల్లి దైవంలా పూజించే తులసి చెట్టు ప్రక్కన గట్టు మీద కూర్చున్న ఆనందం తల్లిని తలుచుకుని యేడుస్తున్నాడు.

అతని సంతాపానికి చిహ్నంగా ప్రకృతి నిశ్శబ్దంగా వుండిపోయింది. అతడి రోదన చూడలేని చంద్రుడు మబ్బు తెరల వెనక దాక్కున్నాడు.

'నాకీ ప్రపంచంలో యెవరున్నారు?'—ఆనందం ముఖాన్ని చేతుల్లో దాచుకుంటూ అనుకున్నాడు.

'నేనున్నాను'—అని యెవరో అన్నట్లనిపించింది. ఆనందం తలెత్తాడు.

ఆ చీకటి తెరల్లో అరుణ రూపు మసగ్గా కదిలింది.

ఆనందానికి అరుణ మీద జాలేసింది.

తనొస్తాడని యింకా భ్రమపడుతూ వుంటుంది. ఆమెకా భ్రమే మిగులుతుంది. కాని, తను తల్లిని పోగొట్టుకున్నాడని, ఆమెకు దూరమై పోతున్నాడని తెలిస్తే అరుణ గతేమవుతుంది?

ఆనందానికి ఆలోచించే ఓపికపోయింది.

అతడిలో వేదన పెరిగిపోనారంభించింది.

'బావా!' అన్న పిలుపుకి ఆనందం ఉలిక్కిపడ్డాడు.

'నా గురించే ఆలోచిస్తున్నావు కదూ!' అంది పద్మ.

ఆనందం వింతగా ఆమె వైపు చూసాడు. ఆ క్షణంలో తెల్లని చీరల్లో పద్మ శాంతిదేవతలా కనిపించింది.

'అత్తయ్య ఆత్మ సంతృప్తి కోసం ఆమె చెప్పినట్లు నడుచుకున్నాము..కాని.. బలవంతంగా నీ జీవితంలోకి జొరబడి నిన్ను బాధించాలనే ఉద్దేశం

(64 వ పేజీ చూడండి)

## క్రొత్తగా వచ్చినవి



ఆకర్షణీయమైన డిజైనులలోను, రంగులలోను సరికొత్త "కాశ్మీరు బ్యాట్" చీరలు. పెద్ద సైజు మావద్ద మాత్రమే లభించును: వెల రు. 8/-, 2 చీరలు రు. 15/-, 3 చీరలు రు. 21/-, 4 చీరలు రు. 27/-. డీలక్సు చీర రు 10 2 చీరలు రు. 19/-, 3 చీరలు రు. 27/-, 4 చీరలు రు. 35/-. ఏదైనా 2 లేక అంతకుమించి చీరలు కొన్నవారికి జాకెట్టు పీసు ఉచితము. వి. పి. పోస్టు పార్సల్ ద్వారా మీ ఇంటి వద్ద డెలివరీ చేయబడును.

AMBICASAREE BHANDAR(PTW)
6815-Mandelia Road, Delhi-7



## ఆపరేషన్ లేకుండా!

**సైసంజీవి నెం. 3**
ముట్టునొప్పి ఋతుశూల

సమస్తదీర్ఘ, మొండి ముట్టుకడుపు నొప్పి ఋతుశూలలను అతిశక్తివంతము, వీర్యవంతమునైన, అపూర్వ మూలికలచే మాచే తయారు చేయబడిన దివ్యౌషధ సేవచే ఆశ్చర్యకరముగా సోదరీమణులు స్వస్థత నొందుటయే గాక మాతృత్వమును కూడా బొందియున్నారు. పత్యములేదు.

వెల: **10-00** పోస్టేజి, ప్యాకింగు అదనం.

శ్రీ నాగార్జున మూలికా కుటీరం,
తెనాలి (ఆంధ్ర)



## ఐఫెక్స్

అలంకరణ సామగ్రి

* ఐఫెక్స్ కాటుక
* ఐఫెక్స్ బింది
* ఐఫెక్స్ కుంకుం పేస్ట్



తయారు చేయువారు
అరవింద్ లేబరేటరీస్
పోస్టు బాక్సు నెం. **1415**, మద్రాసు-17.





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయమునకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 పై.లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A. W. P.) Post Box No. 86, JULLUNDUR CITY


# అవి - ఇవి...

## 'ప్రేమవ్యూహం'

శ్రీ బి. వి. రమణారావు రచించిన 'ప్రేమవ్యూహం' హాస్యరస ప్రహసనాన్ని ఇటీవలే 'కోనసీమ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్' వార్షికోత్సవ సందర్భంలో, శ్రీవట్సా ప్రొడక్షన్స్‌వారు అమలాపురంలో ప్రదర్శించారు. ప్రదర్శనానికి వివిధ ప్రముఖులు వచ్చారు.

## కటక్‌లోని ఆంధ్రా అసోసియేషన్

శివరాత్రినాటి సాయంత్రం ఆంధ్ర మహిళా బృందంవారిచే "స్వయంవరం" అనే ఏకాంకిక ఇచ్చట 'నారీసంఘసదనం'లో ప్రదర్శింపబడింది. మొదట శ్రీమతి రత్నా చంద్రశేఖరం గారు గానం చేసేరు. శ్రీ రామారావుగారు, శ్రీ హరిహరన్‌గారు వైలినూ, మృదంగం వాయించేరు. రామమూర్తిగారు వైలినూ హార్మోనియమూ వాయించేరు. శ్రీమతి శకుంతలాదేవిగారు వైలిను సోలో వాయించేరు. అయిదారు వందలమంది ఈ సమావేశానికి వచ్చారు. ఓ. వి.

# ఓడిపోయిన ఆనందం

(13 వ పేజీ తరువాయి)

నాకెన్నడూ లేదు. అందుకే నా నుదుట నీ వుంచిన కుంకం చెరిపేసాను.' అని ఆమె ఒక్కక్షణం ఆగింది.

ఆనందం ఆమె మాటలకు ఆశ్చర్యపోయాడు.

'ఆయన తనతోనే నా జీవితాన్ని కూడా తీసుకుపోయారు. నాలో యే ఆశలూ లేవు. ఆత్మహత్య చేసుకుని ఆయన హృదయాన్ని దుఃఖ పెట్టడం యెందుకని ఇలా జీవచ్ఛవంలా వుండిపోయాను.' అంటూ యేడ్చింది.

ఆనందం మనసు గిలగిల్లాడింది.

'బావా!... మునుపటి నా ప్రవర్తనను మర్చిపోయి నేనున్నట్లైనా నీకు జ్ఞాపకం వచ్చినప్పుడు కాస్త సానుభూతి చూపిస్తే నాకంతే చాలు' అంటూ ఆనందం పిలుస్తున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయింది.

'పద్మ విషయంలో నే వోడిపోయాను'—అనుకున్నాడు ఆనందం గతాన్ని స్మరిస్తూ.

పద్మ చాలా యెదిగిపోయింది.

అరుణను తనకు దగ్గరగా చేసి వెళ్ళిపోయిన ఆమె వ్యక్తిత్వం అందనంతకు మించినది అనుకున్న ఆనందం హృదయంలో పద్మ ప్రతిమ నిలిచిపోయింది.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor. S.Sambhu Prasad.